ఇప్పుడు నేను అదే ప్రశ్నను నిన్ను అడుగవలెనని యున్నాను. నీవు చనిపోయిన తరువాత ఎక్కడకు పోతావు ? పరలోకమునకు వెళతావా లేక నరకమునకు వెళతావా ? నీవు రక్షింపబడుటకు దేవుడు ఒక మార్గమును నీ కొరకు ఏర్పరచి యున్నాడు. నీవు ఏ నిర్ణయము తీసుకొనకపోతే నీవు నాశనమునకు పోవు మార్గమును ఎంచుకొన్నట్లు.

సామెతలు 14:12 ఒకని ఎదుట సరియినదిగా కనబడు మార్గము కలదు అయితే అది తుదకు మరణమునకు దారి తీయును".

మత్తయి 7:13 ... నాశానమునకు పోవు ద్వారము వెడల్పును ఆ దారి విశాలమునై యున్నది. దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు".

రక్షణ కొరకు ఒకటే మార్గము కలదు. ఆ మార్గము యేసు క్రీస్తే.

యోహాను 14:6 యేసు - నేనే మార్గము సత్యము జీవమును నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాదు.

HopeTractMinistry
of Bethel Baptist Church
P.O. BOX 1115 ● YORK, SC 29745 ● 803-684-1535
WWW.HOPETRACTS.ORG
Where Are You Going? (Telugu) Tract 560



ప్రియమైన స్నేహితుడా నీ జీవితములో ముఖ్యమైన ప్రశ్న నేను నిన్ను అడుగుచున్నాను. ఆ ప్రశ్న ఏమిటంటే నిత్యత్వములో నీ సంతోషము దు:ఖము దేనిమీద ఆధారపడి యుంటుంది. నీవు చనిపోయినప్పుడు ఎక్కడకు వెళతావు. నీవు ఒక చర్చి సభ్యుడివా లేక వెంత మంచి వ్యక్తివి అనునది కాదు . నీవు తిరిగి జన్మించినావా, లేదా. యేసు క్రీస్తు నీకొదేముతో యోహాను 3:7 నందు చెప్పినాడు. .. నీవు తిరిగి జన్మింపవలెను... ఈ సమయములో చనిపోతే పరలోకము పోతావని నీకు నిశ్చయత ఉన్నదా. ఒక వేళ పరలోకము పోతావని నీకు నిశ్చయత లేకపోతే పర లోకము వెళ్ళడము ఎలాగో దేవుని వాక్యము చెప్తున్నది. ఒక పాస్టర్ చెప్తున్నది కాదు లేక ఒక చర్చి చెప్తున్నది కాదు.

1 యోహాను 5:13 దేవుని కుమారుని అంగీకరించువాడు జీవము కలవాడు. దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవము లేనివాడే.. మొదటగా నీవు పాపివని గుర్తించు.

రోమా 3:10 ఇందును గూర్చి వ్రాయ బడిన దేమనగా నీతిమంతుడు లేదు ఒకడును లేదు.

రోమా 3:12 అందరును త్రోవతప్పి ఏకముగా పనికిమాలిన వారైరి. మేలు చేయు వాడు లేడు ఒకడైనను లేడు.

రోమా 3:23 ఏ భేదమును లేదు అందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు.

యేసు క్రీస్తు నీ కొరకు చనిపోయెను. ఎందుకనగా యేసు క్రీస్తు నిన్ను ప్రేమించుచున్నాడు.. నీవు తనతో కూడా పరలోకము నందు నిత్యము జీవింపవలెనని కోరుచున్నాడు.

రోమా 5:8 అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచు చున్నాడు. ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను.

నీవు యేసు క్రీస్తును అంగీకరించకపోతే, నీ పాపమునకు జీతము అనుభవింప వలసి వస్తుంది. అదేమనగా అగ్నిగుండము నందు ఆత్మీయ మరణము. ( కీర్తనలు 9:17 )

రోమా 6:23 ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్య జీవము. దేవుడు ఈ సమయముననే ఉచిత బహుమతియయిన నిత్య జీవమును నీకు ఇచ్చుటకు సిద్ధముగా ఉన్నాడు. నీవు దానిని కొనవలసిన అవసరము లేదు. ఎందుకనగా యేసు క్రీస్తు యొక్క అమూల్యమైన రక్తము ద్వారా దాని వేళ ఇదివరకే చెల్లింపబడినది.

నీవు చేయవలసినది ఏమనగా, నీవు పాపివని ఒప్పుకొని, యేసు క్రీస్తు నీ పాపముల కొరకు సిలువలో చనిపోయి, పాతిపెట్టబడి మూడవ దినమున తిరిగి లేచెనని విశ్వసించి ఒప్పుకొనిన నీవు యేసు క్రీస్తును నీ ప్రభువుగా రక్షకునిగా పొందగలవు. యేసు క్రీస్తు నిన్ను రక్షించును.

రోమా 10:9

అదేమనగా - యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయములో విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు.

నీవు నిజముగా నీ పాపముల నిమిత్తమై పశ్చాత్తాపపడిన యెడల ఇప్పుడే నీ తలను వంచి నిన్ను క్షమించుమని రక్షించుమని యేసు ప్రభువును అడుగుము. దేవుడు నిన్ను రక్షించును.

రోమా 10:13 ప్రభువు నామమును బట్టి ప్రార్థించువాడెవడో వాడు రక్షింపబడును.

1 యోహాను 5:10-12 ... దేవుని నమ్మని వాడు ఆయన తన కుమారుని గూర్చి ఇచ్చిన సాక్షమును నమ్మలేదు గనుక అతడు దేవుని అబద్ధికునిగా చేసిన వాడే : ఆ సాక్షమేమనగా - దేవుడు మనకు నిత్య జీవమును దయ చేసెను. ఈ జీవము ఆయన కుమారుని యందున్నది. దేవుని కుమారునిగా అంగీకరించువాడు జీవము గలవాడు. దేవుని కుమారునిగా అంగీకరింపని వాడు జీవము లేని వాడే.